ఆంధ్రవాహిని (అట్టావా) నిర్వహించిన 1988 శ్రీరామనవమి కథల పోటీలో సాధారణ ప్రచురణకి ఎన్నికైన కథ



# చీకటి

కె. వరలక్ష్మి

'ఈ బండసాకిరీ సెయ్యలేక ఇసు గెత్తిపోతాంది. నేను కూడా అన్న కాడికి పట్నం పోతే...!'

మట్టి తొక్కుతున్న ఎంకటి మనసు పరిపరి విధాల పోతోంది. అయ్యదారి సరైందో, అన్నయ్యదారి సరైందో వాడు నిర్ణయించుకోలేకుండా వున్నాడు.

ఓ క్షణం ఆగి కళ్ళకు చెయ్యి అడ్డం వుంచుకుని ఆకాశంలోకి చూశాడు. పొద్దింకా నెత్తికెక్కలా. కడుపులో పేగులు మాత్రం కరకరమంటున్నాయి. తెల్లారి తాగిన గంజినీళ్ళు ఇంకా వుంటాయా? అమ్మ బువ్వ కోసం ఏగాల పిలుస్తదోనని వాడు చెవులు దోరబెట్టి వుంచాడు.

నొప్పి అన్పిస్తున్నా, కాళ్ళు మాత్రం వాటి పని అవి చేసుకుంటూ పోతున్నాయి.

పక్కనే గిరగిరా తిరుగుతున్న సారెలాగానే వాడి మనసు కూడా తిరుగుతోంది. పొద్దుగాల జరిగిన సంఘటన లింకా వాడి మనసును వీడిపోవడం లేదు. తల విదిలించి మట్టి చేతుల్తోనే మొహాన వున్న చెమటను తుడుచుకున్నాడు.

మెత్తబడిన మట్టిలో కాస్త ఇసకా, ఓ చెంబెడు నీళ్ళూ దిమ్మరించి మళ్ళీ తొక్కడం మొదలుపెట్టాడు. సారె మీద మట్టి నిండుకుంది. గబగబా పొళ్ళు తయారు చేసి అందించాల. లేకుంటే అయ్యకు బలే కోపం.

"కుమ్మరి పుటక పుట్టలేదురా నా కొడకా!" అని తిడ్తాడు.

అయ్యకు ఆ సారె, సారెను తిప్పే కర్ర, పచ్చి కుండకు అడుగును మలిచే దిమిసా చెక్క, ఈ మట్టి- ఇవే ప్రాణం. అర్థరాత్రి లేచి కాగడాలాంటి దీపం వెలుగులో పచ్చి కుండల్ని మలచడం మొదలుపెడతాడు. అప్పుడు చూడాల! అచ్చం అదేదో సినిమాలో బొమ్మలు చెక్కే వాడిలా తదేక దీక్షలో కనపడతాడు.

ఎవరు నమ్మిన వృత్తి వాళ్ళకు దేవుడంటాడు. కులవృత్తిని గౌరవిస్తే, అదే మనకు అన్నం నీళ్ళూ ఇచ్చి పోషిస్తుందంటాడు.

తనకీ, అన్న రావుడికీ చిన్నప్పటి నుంచీ అదే విషయం బోధించుకొస్తున్నాడు.

'ఏనాడూ పెదవి విప్పి అయ్య మాటకి ఎదురు చెప్పని రావుడికీ బుద్దెలా పుట్టిందో ఆ దేవుడికే తెలవాల. ఎవరికీ చెప్పకుండా ఎక్కడికో పోయాడు!'


మళ్ళీ కడుపులో ఆకలి గోల. భరించలేక పాక గుమ్మంలోకి దృష్టిని సారించాడు. గంజినీళ్ళలోకి కారం కాబోలు నూరుతూంది వాడి అమ్మ. 'అన్నం తిని రెండు రోజులైపోయింది. అయ్య ఈ కుండలన్నీ తయారుచేసి ఆవం వెయ్యాల. ఆవం వల్లారేక ఆ కుండల్ని అమ్మకు రావాల. అప్పుడు మళ్ళీ బువ్వ తినాల...

'ఏంటో, ఎన్ని కుండలట్టుకెళ్ళి సంతలో కూర్చున్నా ఒకటి రెండు కన్నా అమ్ముడుపోవు. అసలు తిండికే కటకటగా వుందంటే అక్క పెళ్ళికి చేసిన బాకీ ఒకటి.

ఆ సావుకారయ్య ఎన్నెన్ని మాటలంటాడనీ!

'మౌనంగా యోగిలా వుండే రావుడు సావుకారయ్య మాటలకి లోలోపల మండిపోయేవోడు. కింది పెదవిని కొరుక్కుంటూ, ఎర్రబడ్డ కళ్ళలో నిస్సహాయంగా చూస్తూ వుంటే తనకి చిత్రంగా వుండేది.

'కాని, ఇప్పుడిప్పుడే ఆ మాటలు, అవి [illegible]చెల్లాంటి



వని తవ కర్తమౌతూంది. అయ్య మా(త్రం జాలిగా మాస్తూ విలబడిపోతాడెందుకో?

చేతులు జోడించి ఏదో సర్ది చెపుతాడు. అయ్యా, తమా కలిస్తే ఆ సావుకారెంత? సిటికలో నేలగరుస్తాడు. కావి, అది తప్పంట. అమ్మ సొప్పింది. ఆ సావుకారు బాబు సలవ వల్లనే అక్క పెళ్ళి అయివాదంట.'

"ఓరెంకటీ!" కేకేసింది సీతాలు.

ఆ పిలుపు కోసమే మాస్తున్న ఎంకటి రివ్వున జువ్వలా పరుగెత్తాడు గుమ్మంలోకి.

"ఆ..ఆ.. ఆగరారే. ఆ బురదా, మట్టీ కడుక్కు రావేం(టా?" మళ్ళీ తు(రున గోలెం కాడికి పోయి కాళ్లూ, చేతులూ కడుక్కున్నాడు శు(భంగా.

"మవ్వా రారాదయ్యా!" మూరు కింది నుంచి వంగి మాస్తూ పిలిచింది సీతాలు. ఏకా(గంగా సారె మీద కుండల్ని మలుస్తున్న సూరీడు వినిపించుకున్నాడో లేదో, పలకలేదు.

ఎంకటికి గిన్నెలో జావ పోసి గిన్నె అంచుకు కారంముద్ద పెట్టింది సీతాలు.

సగం తిండైనా పూర్తి కాకుండానే కారంముద్ద మాయం చేసి రాచ్చిప్ప వేపు మాసేడు ఎంకటి. వాడి నెత్తిన మొట్టికాయ వేసి మరి కాస్త కారం వడ్డించింది సీతాలు.

ఆకలి పడి అణిగాక తల్లిని అడిగాడు ఎంకటి "అమ్మా! పొద్దుగాల అయ్యేందుకే అంత కోపం సేపి వాడు రావుణ్ని?"

"ఏమోరయ్య, నా కెరిక నేదు" కళ్ళల్లో నీళ్ళూరాయామెకి.

*　*　*

ఎంకటి కళ్ళల్లో ఆ దృశ్యం కదిలింది మళ్ళీ.

రావుడు వస్తానే తిన్నగా అయ్యకాడి కళ్ళేదు. ఏదో తప్పు చేసిన భావం వాడి ముఖంలో. బెదురుబెదురుగా మాస్తూ జేబులోంచి కొన్ని రూపాయిలు తీసి అయ్య చేతిలో పెట్టాడు.

ఆ రూపాయల కేసీ, రాముడి కేసీ ఎగాదిగా మాసిన అయ్య కళ్ళల్లో అసహ్యం. ఒక్కసారి అరిచినట్లుగా


ఇంటర్మీడియట్ మరియు ఎంట్రన్స్ కోచింగ్‌లలో విశేషానుభవం
గల అధ్యాపకుల సంస్థ!!!
ఫోను:30829

# వికాస్ రెసిడెన్షియల్ కాలేజి

విద్యానగర్ సెంటర్ వద్ద, రింగ్ రోడ్, గుంటూరు-522 007.

★జూనియర్ ఇంటర్మీడియట్ M.P., Bi.P., గ్రూపులు
★రెసిడెన్షియల్ విద్యార్థులకు మాత్రమే ప్రవేశం
★ ప్రతి విద్యార్థిపై వ్యక్తిగత శ్రద్ధ
రెగ్యులర్‌గా పరీక్షలు, ఎసైన్‌మెంట్లు మరియు ప్రాక్టికల్స్
★ అనుభవజ్ఞులచే రెగ్యులర్‌గా క్లాసులు మరియు ఎంట్రన్స్ కోచింగ్
★ అన్ని సదుపాయములు గల హాస్టల్స్
★ 10వ తరగతిలో 1st లేక 2nd క్లాస్ పొందిన వారికి మాత్రమే ప్రవేశం

**క్లాసులు ప్రారంభం 10-6-'88**
అప్లికేషన్ మరియు ప్రాస్పెక్టస్ కొరకు
ఒక కార్డు వ్రాయండి.

ప్రిన్సిపాల్: N.D. పట్టాభిరామారావు M.A (MATHS)
FORMER Head of the Department of Mathematics.
D.R.G. Government College, Tadepalligudam.

ADITYA

అడిగేడు "ఎక్కడియిరా ఈ రూపాయిలు?"

"... ... ..."

"నిన్నే అడుగుతుంట, ఎక్కడియ్యా రూపాయలు?"

"... ... ..."

"వారం రోజులుగా ఎక్కడికి పోయినా?"

"... ... ..."

"నోరిప్పుతావా, నేదా" అంటూ సొరె కర్రని అందుకున్న అయ్య చెయ్యిని ధైర్యంగా పట్టుకున్న రావుడు, అప్పుడు నోరు విప్పాడు.

"ఏదో బతుకు తెరువు కోసం పోయినా."

"నీ బతుకు కేమొచ్చిందిరా? బతుకుతెరువు ఈడ నేదా?"

"నాకీ తెరువిష్టం కావటంలా?"

"ఓహో, రాజుగారు దిగొచ్చినాడండీ! ఈనగారికీ తెరువిష్టం కావడంలా. అందలాలెక్కుతాడయ్యగారు."

"... ... ..."

"ఏంట్రా అలాగ మిర్రిమిర్రి చూస్తావ్? దేవుడంటి కుల వృత్తి నాదిలేసి నీకేం పోగాల మొచ్చినాదిరా ఈ ఇదంగా తయారైనావు? ఫో! నీ మొకం నాకు మాపించకు మళ్ళీ."

డబ్బులు విసిరికొట్టినాడు అయ్య. కూర్చుని డబ్బు లేరుతున్న రావుణ్ణి చూస్తే తనకి జాలేసింది. ఆడెక్కువ మాట్లాడడు. ఏదైనా చెయ్యాలనుకుంటే చేసి తీరతాడు.

అన్ని పన్లూ చురుగ్గా చేసినా, కుండలమ్మే పనికి మాత్రం ఒకటే విసుక్కునేవాడు.

"ఒరే తమ్ముడూ! అయ్య పిచ్చోడురా. ఈ రోజుల్లో ఇంకా ఈ వృత్తినే పట్టుకుని ఏళ్ళాడదా మంటాడు. అందుకే మనిద్దరికీ పొట్ట కోస్తే అక్షరం ముక్క రాకుండా చేసేడు. ఈ కుండలెవడిక్కావాలా? రోజంతా ఈగల్ని తోలుకుంటా, ఈ కుండల కాడ కూసుని, ఒకటో రెండో కుండలమ్ముకుని, తిరిగి ఇంటికి ఇయన్నీ మోసుకుపోడం, ఛీ దీనవ్వ .. మసి, మట్టి, దుమ్ము.." అని గొణిగేవాడు.

మొన్న సందేళ పట్నం పోయొచ్చిన సుబ్బయ్య తాత అయ్యతో ఏదో గుసగుసగా మంతనాలాడేడు. అప్పటి నుంచీ అయ్య అదోలా వున్నాడు.

"నేను సచ్చేలోగా అప్పు తీర్చలేనా? అందుకాదు

## మౌనవాహిని

లోకం ఒక విశ్వాసాల గూడు
కుక్క అనంతత్వాన్ని కొలిచే స్కేలు
వాస్తవాల కోరల్ని చూచి
పారిపోతుంది దినం
నక్షత్రాలు దాల్చిన ప్రేయసి అర్థరాత్రిని
గ్రామ వీథిలో కూర్చుని పిలుస్తుంది
మోర ఎత్తి భైరవుడు
ప్రవహించి పోతున్న కాలం ఒక
మౌనవాహిని—

—శేషేంద్ర

అలాంటి ఎదవ పని సెయ్యాలా?" అని అస్తమాటూ అనుకుంటున్నాడు. రావుడు చేసిన ఆ కాని పనేంటో ఎంత బుర్ర బద్దలుగొట్టుకున్నా అర్థం కావడం లేదు.

'సుబ్బయ్య తాత నడిగితే 'నీ కెందుకురా కుర్ర సన్నాసివి' అని తోసిపారేస్తాడేమో!

అయ్యకి జడిసి పొద్దుగాల అమ్మా, తనూ రావుడితో మాట్లాడలేకపోయేరు... ...

* * *

ఈ మధ్య షావుకారు కేకలువినపడ్డం లేదు. ఎంకటి వాళ్ళమ్మ నడిగితే "అన్న సావుకారుకి వడ్డీ కడతన్నాడంట" అంది ఎటో చూస్తూ.

'సంతోసించాల్సిందిపోయి ఈళ్ళంతా ఎందుకింతిదై పోతున్నారు?' అనుకున్నాడు ఎంకటి. రావుడన్నట్టు అయ్యొక్కడే కాదు, అమ్మ కూడా పిచ్చిదే.

ఆ రోజు సూరీడు ఊళ్ళో లేడు. ఎంకటి గంపలో కుండలు పేర్చుకుని పట్నం పోయాడు అమ్ముకుని వస్తానంటూ. రావుణ్ణే కలుసుకుని వాడి మార్గాన్నే తనూ అనుసరించాలని వాడి నిర్ణయం.

పట్నం బజారుల్లో, వీథుల్లో ఎంకటి కళ్ళు వెతుకుతున్నై. నెత్తి మీది బరువు మాటే మరిచిపోయాడు.

ఆకలి కూడా గుర్తు లేదు. వాడి కళ్ళు అన్న కోసం వెతుకుతూనే వున్నాయి. చివరికి సాయంకాలానికి వాడి అన్వేషణ ఫలించింది. దూరంగా ఓ కొట్టు మెట్లెక్కుతున్న రావుణ్ణి గుర్తుపట్టేడు ఎంకటి.

గబగబానడిచి అక్కడికి చేరుకునేసరికి రావుడు మెట్లు దిగిపోయాడు. "అన్నా!" అని పిలవబోయిన వాడి గొంతులోని పిలుపు ఆ షావువాళ్ళ మాటలకి ఆగిపోయింది.

"ఇదంతా నాటకంరా బాబూ!"

"మరి ఆ చేతిలో వున్న సర్టిఫికెట్?"

"అదీ నాటకమే. వీళ్ళు మొదట ఓసారి డబ్బుకు రక్తాన్ని అమ్ముకుంటారు. దాంట్లో నుంచి పదో పరకో అక్కడి కాంపౌండరుకో, మరెవరికో ఇచ్చి సర్టిఫికెట్టు సంపాదించుకుంటారు. వాళ్ళదేం పోయింది? 'ఏదు బ్లడ్ దోనరు, పేదవాడు, పాపం సాయం చెయ్యండి' అని ఉచితంగా సర్టిఫై చేసేస్తారు."

"బావుందిరా, ఒళ్ళు అలవకుండా సంపాదన."

"ఆ ... మరేమనుకున్నావ్, ఇంకా చాలామంది వున్నార్లే వీళ్ళ మూఠా వీడే మధ్యే కొత్తగా వచ్చేడు. అందుకే పొమ్మనగానే పోతున్నాడు. వీళ్ళు జలగల్లా పట్టుకుని ఎంతో కొంత ఇస్తేకాని వదల్రా బాబూ."

"వయసులో వున్నాడు కదా! వాడికేం రోగం? కష్టపడి సంపాదించుకోరాదూ?"

ఇక వినలేక ముందుకు కదిలాడు ఎంకటి. మరో షాపులో కాగితం చూపిస్తూ చెయ్యి చాచి యాచిస్తున్న రావుణ్ణి చూసి కూడా చూడనట్టే ముందుకు సాగి పోయాడు.

నెత్తి మీది కుండల బరువు పదింతలు పెరిగి నట్లుంది. ఎంకటి కాళ్ళు విప్పుత్తువగా అడుగులేస్తు న్నాయి.

రోజూ తమ పల్లెలో అడుక్కునే కుంటి గుడ్డాయి ఎదురుపడి పలకరించబోతే మొహం తిప్పుకుని ముందుకు పోయాడు ఎంకటి. వాడి చిన్ని మన సెందుకో అమితంగా అలిసిపోయింది.

సూర్యుడు పడమటి కొండల చాటుకు త్వరత్వరగా నిష్క్రమించాడు. పట్నం చివర, పల్లెకు పోయేదారిలో వల్లని తెరలా కమ్ముకొస్తున్న చీకటి రెండు చేతులూ చాచి ఎంకటిని ఆహ్వానించింది.

*

జయరామ్ పబ్లికేషన్స్‌వారి ఆనంద నవలా పంద్రిక పోటీలో బహుమతి పొందిన
నందం రామారావు నవల
పెంపెంముప్పు
త్వరలో ప్రారంభం